# ⸬ ధనుర్మాసోత్సవమ్ ⸬ శ్రీ ఆండాళ్ శ్రీవ్రత సంకీర్తనలు ⸬

## ⸬ రచన : శ్రీమతి తెలికిచర్ల కందిడై సీతమ్మ గారు – 05.01.2022 ⸬

## ⸬ సంగీతం : శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్, ఆస్థాన విద్వాంసులు, తి.తి.దే. ⸬

## ⸬ గానం : శ్రీమతి బి. చిన్నమ్మ దేవి బృందం, అధ్యాపకులు, ఎస్.వి. సంగీత నృత్య కళాశాల, తి.తి.దే. ⸬

**01.** పల్లవి : పరమ పురుష గోవిందా మాదు । ప్రార్థన వినుమ ముకుందా ॥
పరమ పురుష గోవిందా మాదు । ప్రార్థన వినుమ ముకుందా ॥
॥ పరమ ॥

**02.** చరణం : క్షీర సమృద్ధిచే చెలగుచు నుండి మేరకు మీరిన గోగణము ।
సరళంబగు సంపత్తును గలిగి సాధు పుంగవుండైన నందుని ।
మురువు గొలిపెడి ముద్దుల పట్టీ మోదంబలరగ లేచిరమ్మా ॥
॥ పరమ ॥

**03.** చరణం : దీన జనరక్ష ఆశ్రిత పక్షా మానిత శ్రీ వైకుంఠము వదలి ।
మానుగను ధరను అవతరించిన మహా తేజోమయ స్వరూపా ।
మానుమా నిద్దుర నింక మమ్ముల నాదరింప రమ్మా ॥
॥ పరమ ॥

**04.** చరణం : కరుణాసాగర కరుణింపవేర నిరతము గొల్వగ నేతెంచితిమి ।
అరులు నీదగు పరాక్రమంబున పరాజితులై వచ్చి నీదగు ।
చరణ సేవల యొనర్చునటులనే చేరితిమి నీ సన్నిధికి ॥
॥ పరమ ॥

\- - -